# థాయిలాండ్ యువరాణి హెచ్ఆర్హెచ్ ప్రిన్సెస్ మహా చక్రి సిరిన్ధోర్న్ భారత్ అధికార పర్యటన

ఫిబ్రవరి 26, 2014

థాయిలాండ్ యువరాణి హెచ్ఆర్హెచ్ ప్రిన్సెస్ మహా చక్రి సిరిన్ధోర్న్ 23-28 ఫిబ్రవరి ల మధ్య భారత్ లో అధికార పర్యటన చేస్తున్నారు. న్యూ ఢిల్లీకి రాబోయే ముందు హర్ రాయల్ హైనెస్స్ బిహార్ లోని నలందా మరియు బోధ్ గయా ను మరియు నాగాల్యాండ్ లోని కోహిమా ను సందర్శించారు. ఆమె సంస్కృత మరియు పాలి భాషలలొ నిష్ణాతులు మరియు ఇదివరకు అనేకసార్లు భారత్ ను పర్యటించి వున్నారు.

హర్ రాయల్ హైనెస్స్ ప్రిన్సెస్ మహా చక్రి సిరిన్ధోర్న్ పర్యటన, 2012 లో థాయి ప్రధాన మంత్రి హెచ్ఈ మిస్ యిఙ్లక్క్ శీనవత్రా భారత్ పర్యటన మరియు 2013 లో ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ థాయిలాండ్ పర్యటన ల తరువాత, జరుగుతున్న మరొక ఉన్నత స్థాయి పర్యటన.

ఈ పర్యటనలో, హర్ రాయల్ హైనెస్స్ ప్రిన్సెస్ మహా చక్రి సిరిన్ధోర్న్ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జి మరియు ఉప రాష్ట్రపతి శ్రీ ఏం. హమీద్ అన్సారీ ను కలుస్తారు మరియు విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ ఆమె గౌరవార్ధం విందు ఏర్పాటు చేస్తారు.

భారత్ మరియు థాయిలాండ్ ల మధ్య, ఇరు ప్రజల మధ్య బంధాల పై మరియు ఇరు నాగరికతల మార్పిడి పై ఆధారపడ్డ, దగ్గరి మరియు స్నేహపూర్వకమైన సమగ్ర భాగస్వామ్యమున్నది. ఇటీవలి సంవత్సరాలలో, భారత్ యొక్క లుక్ ఈస్ట్ పాలసీ తో థాయిలాండ్ లుక్ వెస్ట్ పాలసీ కలవడంతో, ద్వైపాక్షిక సహకారములో గణనీయమైన పురోగతి వచ్చింది. రెండు దేశాలు సౌత్ మరియు సౌత్ ఈస్ట్ ఆసియా ను కలిపే ప్రక్రియ లో ప్రాంతీయ

భాగస్వాములు మరియు ఆసియాన్, ఈస్ట్ ఆసియా సమ్మిట్ (ఈఏఎస్), బింస్టెక్, మెకోంగ్ గంగా కోపరేషన్ (ఎంజిసి), ఆసియా కోపరేషన్ డైలాగ్ (ఏసిడి) ఇంకా అనేక ఫోరం లలో వారి మధ్య గట్టి సహకారమున్నది.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 26, 2014